నమస్తే తెలంగాణ
www.ntnews.com

# నేడు ఖమ్మం జిల్లాకు సీఎం కేసీఆర్

- వైరా, మధిర నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభలు
- నెల రోజుల వ్యవధిలోనే ఉమ్మడి జిల్లాకు ఐదోసారి అధినేత

ఖమ్మం, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ, ప్రతినిధి): బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు మంగళవారం ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. మధిర, వైరా నియోజకవర్గాల్లో నిర్వహించనున్న బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వద సభల్లో పాల్గొననున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు మధిరలోని ఆత్కూరు క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన సభలో బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్‌రాజు విజయాన్ని కాంక్షిస్తూ ప్రసంగిస్తారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా వైరాకు చేరుకొని అక్కడి సభలో బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రసంగిస్తారు. అక్టోబర్ 27 నుంచి ఇప్పటి వరకు ఖమ్మం జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని సభికులు ఎంతో ఆసక్తిగా వింటున్నారు. అందుకోసం వివిధ ప్రాంతాల నుంచి కొన్ని గంటల ముందుగానే ప్రజలు సభా ప్రాంగణాలకు చేరుకుంటున్నారు. ఆశీర్వాద సభల అద్భుత స్పందనతో ఉమ్మడి జిల్లాలోని బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నెలకొంటున్నది. ఇదే క్రమంలో వైరా, మధిర నియోజకవర్గాల్లో మంగళవారం ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం పాల్గొనుండటంతో ఉమ్మడి జిల్లాలో తొమ్మిది నియోజకవర్గాల్లో సభలు పూర్తయినట్లవుతోంది. పినపాక, భద్రాచలం నియోజకవర్గాలకు కలిపి బూర్గంపహాడ్ మండలంలో ఒకేచోట సభను నిర్వహించారు. మధిర, వైరా సభల కోసం భారీ సంఖ్యలో ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరలివచ్చే అవకాశం ఉండడంతో పార్టీ నేతలు అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సోమవారం ఈ ఏర్పాట్లను పర్యవేక్షించారు. సభా వేదికల ఏర్పాట్లను జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల్ కమల్‌రాజు, వైరా నియోజకవర్గ అభ్యర్థి మదన్‌లాల్, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు తదితరులు పరిశీలించారు.



భీమ్‌గల్ మండలం సికింద్రాపూర్‌లో మాట్లాడుతున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

# రైతులందరికీ రుణమాఫీ చేస్తాం

- తెలంగాణ రాష్ట్రంలోనే కరెంట్ సమస్యలు పూర్తిగా తొలగాయి
- బాల్కొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా: మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

భీమ్‌గల్, నవంబర్ 20: రైతులందరికీ రుణమఫీ అందుతుందని బాల్కొండ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకే కరెంట్ సమస్యలు తొలగిపోయాయని చెప్పారు. సోమవారం నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విపక్షాలు ప్రతి ఇంట్లో ఇద్దరికి పింఛన్ ఇస్తామని పచ్చి అబద్ధాలు ప్రచారం చేసుకుంటున్నాయని విమర్శించారు. వారు పాలిస్తున్న కర్ణాటక, మహారాష్ట్రలో ఇంటికి ఒక్క పింఛనే దిక్కు లేదని, కానీ ఇక్కడ రెండు పింఛన్లని ప్రచారం చేసుకుంటున్నాయని ఎద్దేవా చేశారు. బాల్కొండ నియోజకవర్గ ప్రజల మీద సీఎం కేసీఆర్ ప్రేమ బలం ఉన్నదని, దీంతో ఇక్కడ పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. తాను వచ్చాక భీమ్‌గల్ ప్రాంతం మొత్తానికి శాశ్వతంగా ఉపయోగపడేలా ప్యాకేజీ -21 పథకాన్ని తీసుకొచ్చానని చెప్పారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు.



ఖమ్మంలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

# బీఆర్ఎస్ పాలనలోనే ఖమ్మం సమగ్రాభివృద్ధి

- ప్రత్యేకంగా 'తుమ్మల' చేసిందేమి లేదు
- దూషించడం, చెప్పులు చూపించడం ఆయన నైజం
- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్

ఖమ్మం, నవంబర్ 20: బీఆర్ఎస్ పాలనలోనే ఖమ్మం నియోజకవర్గం సమగ్రాభివృద్ధిని సాధించిందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. ఎన్నెన్నో మాటలు చెబుతున్న కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు.. అతను ఖమ్మం ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. అసభ్య పదజాలంతో దూషించడం, అహంకార దర్పాన్ని ప్రదర్శించడం, కాలు మీద కాలు వేసుకొని ప్రజలకు చెప్పులు చూపించడం తప్ప ఆయన మరేమీ చెయ్యలేదని దుయ్యబట్టారు. 2014 వరకు ఖమ్మం ఎమ్మెల్యేగా ఉన్న తుమ్మల.. ఇక్కడి తాగునీటి సమస్యను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. వీటన్నింటి గురించీ ప్రజలు ఆలోచించాలని కోరారు. ఖమ్మం నగరంలో సోమవారం పర్యటించిన ఆయన.. పలు ఆత్మీయ సమ్మేళనాల్లో మాట్లాడారు. ఖమ్మం నియోజకవర్గం ఒకప్పుడు ఎలా ఉండేదో, ఇప్పుడు ఎలా ఉందో ఇక్కడి ప్రజలకు బాగా తెలుసునని అన్నారు. వయసును, అనుభవాన్ని మర్చిపోయి తుమ్మల పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడని అన్నారు. ప్రజలు వీటన్నింటినీ గమనించి తనకు అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు.

# ఇక వ్యవసాయంలో ఫర్టిలైజర్స్‌కు గుడ్ బై!

- తెగుళ్లకు చెక్‌పెట్టేలా బ్యాక్టీరియా పూతను అభివృద్ధి చేసిన అమెరికా



న్యూయార్క్, నవంబర్ 20: తెగుళ్ల నివారణకు వాడే రసాయనిక ఎరువులతో నైట్రస్ ఆక్సైడ్‌లాంటి గ్రీన్‌హౌస్ ఉద్గారాలు వెలువడి పర్యావరణ కాలుష్యానికి కారణమవుతాయి. అయితే, వీటికి చెక్‌పెట్టేందుకు అమెరికా పరిశోధకులు సరికొత్త ఆవిష్కరణ చేశారు. మసాచుసెట్స్ వర్సిటీకి చెందిన శాస్త్రవేత్తలు బ్యాక్టీరియాను రక్షించే లోహ-సేంద్రియ పూతను అభివృద్ధి చేశారు. ఈ బ్యాక్టీరియా మొక్కలకు అవసరమైన పోషకాలను అందించడంతోపాటు నేలకు జీవం ఇస్తుంది. మొక్క ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. ఈ లోహ-సేంద్రియపూత బ్యాక్టీరియా కణాల అభివృద్ధిని అడ్డుకోకుండా పర్యావరణం వల్ల కలిగే హానినుంచి రక్షిస్తుంది. ఈ ప్రక్రియ స్థిరంగా, సురక్షితంగా ఉంటూనే ఇబ్బందికరమైన తెగుళ్లనుంచి మొక్కలను రక్షించడంలో ఆదర్శవంతంగా పనిచేస్తుంది.

# బ్రిటన్ ఎంపీ అభ్యర్థిగా భారత పారిశ్రామికవేత్త

లండన్: మధ్య ప్రదేశ్‌లోని ఇండోర్‌లో జన్మించిన ఆంత్రప్రెన్యూర్ రాజేశ్ అగర్వాల్ (46) ను బ్రిటన్‌లోని లీసెస్టర్ ఈస్ట్ పార్లమెంటరీ అభ్యర్థిగా లేబర్ పార్టీ ఎంపిక చేసింది. రానున్న సాధారణ ఎన్నికల్లో ఆయన పోటీ చేస్తారు. దక్షిణాసియా మూలాలుగల జనాభాలో అత్యధికులు ఈ నియోజకవర్గంలోనే ఉన్నారు. తనను ఎన్నుకుంటే ఈ నియోజకవర్గంలోని ప్రజలందరికీ సేవ చేస్తానని ఆయన ఓ ట్వీట్‌లో తెలిపారు. లేబర్ పార్టీలో ఈ స్థానం నుంచి పోటీ చేసేందుకు ఆయన భారతీయ మూలాలుగల రిషి మద్లానీని ఓడించారు. రాజేశ్ ప్రస్తుతం లండన్ డిప్యూటీ మేయర్ (బిజినెస్)గా ఉన్నారు. ఆయనకు లండన్ మేయర్ సాదిక్ ఖాన్ తదితరుల మద్దతు ఉన్నది.

# కర్తార్‌పూర్ పరిసరాల్లో డ్యాన్స్ పార్టీ!

న్యూఢిల్లీ, నవంబర్ 20: పాకిస్థాన్‌లోని పంజాబ్ పరిధిలో ఉన్న కర్తార్‌పూర్ గురుద్వారా పరిసరాల్లో డ్యాన్స్ పార్టీ నిర్వహించారని బీజేపీ నేత మంజిందర్ సింగ్ సిర్సా చెప్పారు. డ్యాన్స్ సందర్భంగా మద్యం, మాంసాన్ని కూడా అందజేశారని తెలిపారు. సిక్కుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్న ఈ ఘటనపై పాకిస్థాన్ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | 3) FIR No:79/2011 Police Station: CCS Hyderabad (No Chargesheet filed/Not Charged) | shown as A-4<br>U/s.324,147, 148,324,382 of IPC On 10.03.2011 at 19.30hrs received a written complaint from Sri K.Raju S/o Bikshapathi age 29 years Occ: Journalist in TV-5 Channel, Hyderabad stating that on while he along with others were taking the Photograph of Telangana Agitators who were participated Million March Programme on seeing them all of sudden the Agitators aggressed started abusing in filthy language beat with hands gave fist blows to the above said person and they snatched P-2 Camera, 2 Mikes Cordless Mike, 3 Logos thrown in the Hussain Sagar Lake Water. T.Harish Rao show as A-4. | | | |
| 11 | 35-NARAYANKHED | MAHAREDDY BHUPAL REDDY | 1. Private Complaint CNo:14 of 2023 Additional Judical Magistrate of First Class Sangareddy | 500, 501, R/W 34 IPC Allegation of defamation<br>Appeal/application for revision has been filed against the proceedings with vide CRLP No:3884 of 2023 | CC No:849/13 Metropolitan Magistrate for Railways, Secunderabad orders dated 28.06.2013 | U/s.147 and 145(b) R/w Railway Act Allegation of nuisance and refusing to leave the railway premises during Telangana Agitation. Imposed to pay fine of Rs. 600/- |
| 12 | 36-ANDHOLE | KRANTHI KIRAN CHANTI | Cr.No:385 of 2012 P.S. Bowenpally Secunderabad CC.No:2805 of 2016, Secunderabad Dated: 22.09.2023 | U/s. 384,420,468, 471,500, 501-b,506 r/w 120B IPC<br>Publication of News item against the defector complainant. | -Nil- | -Nil- |
| 13 | 37-NARSAPUR | VAKITI SUNITHA | 1) FIR No. 92/2018 CC No: 82/2021 Judicial First Class Magistrate Court, Narsapur<br>2) FIR No. 115/2018 CC.No:25/2023 Special Judicial First Class Magistrate Court for Excise Magistrate, Hyderabad<br>3) FIR No. 141/2018 CC No: 270/2020 Judicial First Class Magistrate Court, Narsapur<br>4) FIR No. 36/2018 CC No: 52/2020 Special Judicial Magistrate of I Class(Mobile) Court, Medak<br>5) FIR No. 241/2018 STC.No: 278/2020 Judicial First Class Magistrate Court, Narsapur | U/s. S.171(E)IPC, S.123(i) of Representation of People Act Allegations of Bribery & Corrupt Practices<br>U/s 341,188, 504,506 IPC Allegation of wrongful restraint, disobedience, insult to provoke breach of peace & criminal intimidation<br>U/s.341,353 IPC Allegation of wrongful restraint & assault on public servants by several persons.<br>U/s.341,290 IPC Allegation of wrongful Restrain and public nuisance<br>U/s.188 of IPC Allegation of Disobedience to order duly promulgated by public servant | -Nil- | -Nil- |
| 14 | 40-PATANCHERU | GUDEM MAHIPAL REDDY | -Nil- | -Nil- | C.C.No: 320/2015 Hon'ble Additional Judical First Class Magistrate at Sangareddy Issued orders for conviction on dated: 10.12.2015 | Sec.447, 342,504, 506 &386 IPC 447 IPC-(Tess pass)- fine of Rs. 500/- in default to under simple imprisonment of one month 342 IPC (wrongful confinement) simple imprisonment for a period of Six months 504 IPC (Intentional insult with intent to provoke breach of peace) simple imprisonment for a period of one year.506IPC(Criminalintimidation) simple imprisonment for a period of two years & 386 IPC--(Extortion by putting a person in fear of death or grievous hurt)-simple imprisonment for a period of two years and six months.Conviction and sentence was quashed by Hon'ble High Court vide Criminal petition |